# కృష్ణా విశ్వ విద్యాలయము

## మచిలీపట్నం

త్రివేణి డిగ్రీ కళాశాల, విజయవాడ వారి సంయుక్త ఆధ్వర్యంలో...

# "తెలుగులో జ్ఞానపీఠ పురస్కార ఆణిముత్యాలు- జాతీయ సదస్సు

భారతదేశపు సాహితీ పురస్కారాల్లో జ్ఞానపీఠ పురస్కారం అత్యున్నతమైనది. దీన్ని టైమ్స్ ఆఫ్ ఇండియా వార్తా పత్రిక వ్యవస్థాపకులైన సాహు జైన్ కుటుంబం ఏర్పాటు చేసిన భారతీయ జ్ఞానపీఠం వారు ప్రదానం చేస్తారు. వాగ్దేవి కాంస్య ప్రతిమ, పుస్కార పత్రం, పదకొండు లక్షల రూపాయల నగదు ఈ పురస్కారంలో భాగం. 1964 లో నెలకొల్పబడిన ఈ పురస్కారం మొదటి సారిగా 1965 లో మలయాల రచయిత జి. శంకర కురుప్ కు వచ్చింది. భారతీయ అధికార భాషలలో దేనిలోనైనా రాసి భారత పౌరులు ఈ బహుమతికి అర్హులు ఐతే ఒక భాషాసాహిత్యానికి ఈ పురస్కారం లభించిన తర్వాత మూడేళ్ళపాటు ఆ భాషాసాహిత్యాన్ని ఈ పురస్కారానికి పరిశీలించరు. 1982 కు ముందు, ఏదైనా ఒక రచనకు సంబంధించి రచయితకు ఈ పురస్కారం ఇచ్చేవారు. అప్పటినుండి, భారతీయ పౌరసత్వానికి చేసిన సేవకు కూడా ఈ బహుమతిని ఇస్తూ వస్తున్నారు. ఇప్పటివరకూ కన్నడ రచయితలు అత్యధికంగా ఎనిమిది సార్లు ఈ పురస్కారం అందుకున్నారు. హిందీ రచయితలు ఆరుసార్లు అందుకున్నారు.

జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలలో మన తెలుగు వారు ఇప్పటివరకు ముగ్గురు ఉండటం మనకెంతో గర్వకారణం. అత్యున్నత జ్ఞానపీఠ పురస్కారం తెలుగులో ప్రప్రథమంగా 1970-71 సంవత్సరం **"శ్రీమద్రామాయణ కల్పవృక్షం"** అనే గ్రంథానికి **"శ్రీ విశ్వనాథ సత్యనారాయణ"** గారికి రావటం ముదావహం. ద్వితీయంగా, **"విశ్వంభర"** అనే కావ్యానికి 1988 వ సంవత్సరంలో **"డాక్టర్ సింగిరెడ్డి నారాయణ రెడ్డి"** గారికి రావటం జరిగింది. తృతీయంగా **"పాకుడురాళ్ళు"** అనే నవలకు 2012 వ సంవత్సరంలో **"శ్రీ రావూరి భరద్వాజ"** గారికి రావటం తెలుగు వారిగా మన గర్వకారణం.

ఔత్సాహిక యువ సాహితీవేత్తలకు ఈ ముగ్గురూ ఆదర్శం కావాలని, ఆ స్ఫూర్తితో రచనావ్యాసంగం పట్ల ఆకర్షితులు అవ్వాలని, మంచి మంచి రచనలతో సాహితీవనం సాగు చేయాలని, తెలుగులో మరి కొందరు జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలుగా మనకు మంచి పేరు తీసుకు రావాలని, మన తెలుగు కవులు, ఇతర భాషా కవులకు ఆదర్శంగా నిలవాలని, మన రచనలు ఇతర భాషలలోనికి అనువాదం కావాలని, మన సాహితీ విలువలు ప్రపంచానికి తెలియాలనే సంకల్పంతో "తెలుగులో జ్ఞానపీఠ పురస్కార ఆణిముత్యాలు" అనే అంశం పై జాతీయ సదస్సు ను కృష్ణావిశ్వవిద్యాలయం ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల తెలుగు విభాగం ఈ సదస్సు ను నిర్వహణకు శ్రీకారం చుట్టటం జరిగింది.



### తెలుగులో జ్ఞానపీఠ పురస్కార గ్రహీతలు - వక్తలు

1. **డా॥ సింగిరెడ్డి నారాయణ రెడ్డి**
   **డా॥ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్,** చైర్మన్,
   తెలుగు అధికార భాష సంఘం, ఆంధ్రప్రదేశ్
2. **శ్రీ రావూరి భరద్వాజ**
   **డా॥ నందమూరి లక్ష్మీ పార్వతి,** చైర్మన్,
   తెలుగు, సంస్కృత అకాడమి, ఆంధ్రప్రదేశ్
3. **శ్రీ విశ్వనాథ సత్యనారాయణ**
   **డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్,** విశ్రాంత ప్రధానాచార్యులు,
   సయ్యద్ అప్పలస్వామి డిగ్రీ కళాశాల,

### ఎవరు ఈ జాతీయ సదస్సుకు హాజరు కావచ్చును

తెలుగు పట్ల, తెలుగు సంస్కృతి పట్ల, తెలుగు సాహిత్యం పట్ల, ప్రేమ, అభిమానం కలవారెవరైనా ఈ జాతీయ సదస్సుకు హాజరు కావచ్చును.

### ముఖ్యమైన తేదీలు

రిజిస్టర్ చేసుకొనుటకు ఆఖరుతేది : **17-08-2021**
జాతీయ సదస్సు జరుగు తేది : **18-08-2021**
జాతీయ సదస్సు జరుగు సమయం : ఉదయం **10** గంటల నుండి
మధ్యాహ్నం **2** గంటల వరకు

### రిజిస్ట్రేషన్ రుసుము

రిజిస్టర్ చేసుకొనుటకు ఎటువంటి రుసుము చెల్లించనవసరము లేదు.

### జాతీయ సదస్సుకు హాజరు కావటానికి కావలసినవి

డెస్క్‌టాప్ / లాప్‌టాప్ / స్మార్ట్ ఫోన్‌తో పాటు డేటాతో కలిగిన ఇంటర్‌నెట్ వసతి కనీస సౌకర్యం ఉన్న వెబ్ కెమెరా, మైక్రో ఫోన్, హెడ్ ఫోన్ తప్పనిసరి.

### జాతీయ సదస్సు జరుగు విధానము

మైక్రోసాఫ్ట్ టీం ఆప్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం (ఆన్‌లైన్ విధానం) ద్వారా జాతీయ సదస్సు నిర్వహించటం జరుగుతుంది.

### సర్టిఫికెట్ జారీ చేయు విధానము

ఈ జాతీయ సదస్సుకు రిజిస్ట్రేషన్ చేసికొని సదస్సుకు హాజరై, ఫీడ్‌బ్యాక్ పేజి నింపిన ప్రతి సభ్యుని ఇ-మెయిల్ కి సర్టిఫికెట్ ఆన్‌లైన్ ద్వారా జారీ చేయబడును.

రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు
ఈ క్రింది లింక్ ను క్లిక్ చేయండి
https://forms.gle/rH8n4KNmgTobTspc7

## ముఖ్య అతిథి



ఆచార్య **కె. బి. చంద్రశేఖర్,** వైస్ ఛాన్సలర్,
కృష్ణా యూనివర్సిటీ, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్

## విశిష్ఠ అతిథులు



ఆచార్య **వై. కె. సుందర కృష్ణ,** రిజిస్ట్రార్,
కృష్ణా యూనివర్సిటీ, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్



ఆచార్య **డి. సూర్యచంద్రరావు** ప్రధాన ఆచార్యులు,
కృష్ణా యూనివర్సిటీ, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్



శ్రీ **కొమ్మూరు శ్రీధర్** డైరెక్టర్
త్రివేణి డిగ్రీ కళాశాల, విజయవాడ

## వక్తలు



**డా॥ నందమూరి లక్ష్మీ పార్వతి**
చైర్మన్, తెలుగు, సంస్కృత అకాడమి,
ఆంధ్రప్రదేశ్



**డా॥ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్** చైర్మన్,
తెలుగు అధికార భాష సంఘము,
ఆంధ్రప్రదేశ్



**డా॥ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్**
విశ్రాంత ప్రధానాచార్యులు,
సయ్యద్ అప్పలస్వామి డిగ్రీ కళాశాల,

## జాతీయ సదస్సు కార్యవర్గం

సదస్సు డైరెక్టర్ : ఆచార్య **డి. సూర్య చంద్రరావు ,** ప్రధానాచార్యులు, కృష్ణా విశ్వవిద్యాలయం

సదస్సు కన్వీనర్ : డాక్టర్ **ఎ.వి.రమణమూర్తి ,** కో-ఆర్డినేటర్, తెలుగు విభాగం, కృష్ణా విశ్వవిద్యాలయం

సదస్సు కో - కన్వీనర్ : శ్రీ **ఔతు అజయ్ కుమార్,** ప్రిన్సిపాల్. త్రివేణి డిగ్రీ కళాశాల, విజయవాడ

సదస్సు సమన్వయ కర్త : డాక్టర్ **జె. వరుణ కుమారి ,** సహాయ ఆచార్యులు, తెలుగు విభాగం, కృష్ణా విశ్వవిద్యాలయం